# నవ్వకణాలు

శ్రీపతి పండితారాధ్యుల పార్వతీశం

"ఈరోజు ఆఫీసులో హాయిగా వుంటుంది. ఆటవిడుపే. ఉన్న ఇద్దరు ఆఫీసర్లూ అదేదో కాన్ఫరెన్స్‌కని హైదరాబాద్ వెడుతున్నారు. అసలీపాటికి వెళ్ళిపోయే వుంటారు. ఇవ్వాళా, రేపు రారు. ఎల్లుండి ఆదివారం ఎలాగూ సెలవు. ఈ మూడు రోజులూ జాయ్ అండ్ ఎంజాయ్. ఆఫీసుకి ఓ అరగంట వెనకా, ముందూ వెళ్ళినా అడిగేవాడు వుండడు. సాయంత్రం ఒక గంట ముందుగానూ వచ్చేయవచ్చు. ఆఫీసులో ఈరోజు కొలీగ్స్‌తో జోకులు వేసుకుంటూ గడిపేయవచ్చు. ఎన్నాళ్ళకో దొరికింది ఇలాంటి ఛాన్సు"— ఇలా, ఇలా ఇంపైన ఆలోచనలతో తీరిగ్గా ఉదయం పదకొండు గంటలకు స్నానపానాదులు, టీ,టిఫిన్లు ముగించుకుని ట్రిమ్‌గా తయారై సైకిలెక్కి, ఆఫీసుకి బయల్దేరా!

సైకిలెక్కబోతోంటే 'ఏమండీ! ఇవాళ ఎటూ ఆఫీసర్లెవరూ వుండరంటున్నారు గదా! సరదాగా ఈరోజు సెలవు పెట్టకూడదూ? మధ్యాహ్నం మ్యాట్నీకి వెడదాం!" అంటూ శ్రీమతి "కరణేషు మంత్రీ" అన్న పోజులో నా సైకిల్ హ్యాండిల్ బార్ పట్టుకుని మురిపెమంతా ఒలకబోస్తూ అడిగింది.

ఆ క్షణంలో మాత్రం ఆవిడగారి సలహా నాకంతగా రుచించలేదు. పై ఆఫీసర్లు ఆఫీసులో లేని రోజు శారద రాత్రి లాంటిది. ఆ శరద్యామిని లోని హాయిని అనుభవించకుండా వదులుకోవడం ఎట్లా? ఈరోజు ఆఫీసులో పేల్చాలనుకున్న జోకులెన్నో- రాత్రి నుంచి ఊహించిపెట్టుకున్నవి కడుపులో ఉబ్బిపోతున్నాయే! ముందు వెంటనే ఆఫీసుకు వెళ్ళి ఆ జోకులన్నీ వుంఖానువుంఖంగా, శరపరంపరగా విడిచి, పేల్చి కడుపుబ్బరం తీర్చేసుకోవాలి. శ్రీమతితో సినిమాకు ఏ సెలవురోజునైనా వెళ్ళొచ్చు. కానీ ఆఫీసర్లు లేని ఆటవిడుపు రోజు మళ్ళీ ఎప్పుడు దొరుకుతుందో! వీల్లేదు. అర్ధాంగి అభ్యర్థన మన్నించదల్చుకోలేదు.

గుర్రప్పందాలకు పోబోతున్నవాడిని మధ్యలో ఆపి ఎవరైనా 'ఫలానా చోట భాగవతం చెపుతున్నారు పోదాం రండి" అని అంటే వాడెలా ఫీలవుతాడో నేనూ అదే ఆలాగే ఫీలయ్యాను ఆ క్షణాన నా భార్య మాట విని. కానీ అంత మాత్రం చేత కొరకంచు మొండి మొగుడిలాగా "వీల్లేదు. నేను ఆఫీసుకు వెళ్ళాల్సిందే" అని కఠిన స్వరంతో మోటుగా జవాబివ్వలేను. అసలు అది నా తత్వమూ కాదు.

"ఈరోజు కాదు సరూ సినిమా ప్రోగ్రాం! ఇవ్వాళ ఆఫీసర్లు ఎవరూ లేకపోయినా, నా సీటులో మాత్రం త్వరగా పూర్తి చేయాల్సిన పనులు, ఫైళ్ళూ చాలా వున్నాయి. ఎల్లుండి ఆదివారం మీ అన్నయ్య వస్తున్నానని ఉత్తరం రాశాడు గదూ! అప్పుడు అందరం కలిసి వెడదాం సరేనా?" అంటూ ఎంతో లాలనగా, చిన్నపిల్లను బతిమాలుతున్నట్టుగా బుజ్జగించి తనను ఒప్పించి బయటపడ్డాను.

ఆఫీసు రెండు ఫర్లాంగుల దూరముంటుంది. మామూలు కంటే కొద్దిగా తక్కువ స్పీడులో సైకిలు తొక్కుతూ పోతున్నాను.

కొంత దూరం పోయేసరికి ఓ కాలేజీ గార్ల్ గజగమనంతో ఎంతో హుందాగా నడుస్తూ నాకెదురొస్తోంది. ఎంతో బాగుంది. ప్రబంధ కన్య ఎదురొస్తున్నట్టు అనిపించింది. ఆ అమ్మాయి చూపులు వాడితూపులుగా వున్నాయి. ఆ దేహపు మినమినలు నాలో ఏవో కొంటె ఊహల్ని రేకెత్తిస్తున్నాయి. ఆ లలనను పలకరించాలనిపించింది. ఆ ఎర్రని అధరాల నుంచి మధురంగా ఒక్క పలుకు ఒలికినా జన్మ ధన్యమన్పించింది. ఆ అమ్మాయిని ఎలాగైనా పలకరించాలనే కోరిక ఇంతింతై, వటుడింతైలా పెరిగింది. ఏదైతేనేం! ధైర్యం చేయాలి!అనుకున్నాను. నా సైకిల్ స్పీడు తగ్గింది. పాదాలు పెడల్స్‌ని తొక్కడం మానేశాయి. సైకిల్ నెమ్మదిగా..మరింత నెమ్మదిగా సాగుతోంది. అమ్మాయి వచ్చేసింది. దగ్గరికి వచ్చేసింది. నాకు దగ్గరగా వచ్చేస్తోంది. ఇంకొద్ది క్షణాల్లో నన్ను క్రాస్ చేసి వెడుతుంది. ఈలోపే మాట్లాడించాలి. కానీ ఏం మాట్లాడించాలి? ఏం అడగాలి? ఆ కోమలి ఇంకా గజం దూరంలోనే వుంది నాకు. ఇక లాభం లేదు. అవకాశం చేజారిపోతుంది.

సైకిల్ బ్రేక్‌వేసి దిగకుండానే ఒక కాలుని సపోర్టింగ్‌గా నేలకు ఆనించి నిలబడ్డాను కొన్ని క్షణాలపాటు.

కొంచెం దగ్గి గొంతు సవరించుకున్నాను. "ఏమండీ! టైమెంతైందండీ?" అని అడిగాను. ప్రశ్న ఏదో మెకానికల్‌గా అడిగేనే కాని నా కళ్ళు మాత్రం ఆమె అందాల్ని తడమడంలో బిజీ అయ్యాయి.

నా ప్రశ్న విన్నంతనే ఆ అమ్మాయి ఆగనైతే ఆగింది కాని, ఆ కళ్ళు నన్ను అందంగా చూడలేదు. రవ్వంత కోపం కనిపించింది. "మీకు వాచీ వుంది కదండీ! చూసుకోలేరా?" అని ఛెళ్ళున చరిచినట్టు జవాబిచ్చేసరికి బిత్తరపోయాను. అప్పటికి కానీ గుర్తురాలేదు నేనెంత అసందర్భంగా, అప్రస్తుతంగా అడిగేనో! ఆ జవాబుకి నా వాచీ సంగతేమో కాని తల నాచిపోయింది. ఖంగుతిన్న నేను "నా వాచీ ఆగిపోయిందండీ కరెక్టు టైము పెట్టుకోవాలి!' అని సమయస్ఫూర్తితో జవాబిచ్చాను ఆమె ప్రశ్నకు కొన్ని క్షణాల్లోనే తమాయించుకుని.

"ఓహో! అయితే టైము 'పదకొండూ మూడు" అంటూ తన ఎలక్ట్రానిక్ వాచీ చూపిస్తున్న టైమును నిముగ్గా చెప్పి చరచరా వెళ్ళిపోయిందా అమ్మాయి.

నా అహం కొంచెం దెబ్బతిన్నది. ఇంటి దగ్గర బయలుదేరినప్పటి మూడ్ ఇప్పుడు లేదు. కానీ నన్ను నేనే మామూలు మూడ్‌లోకి తెచ్చుకోవడానికి ప్రయత్నించాను. "టేకిట్‌ఈజీ యార్!" అని నా హృదయం నన్ను స్వాంతనపరుస్తోంది. "నిద్రమమో నిరంహంకార సమ దుఃఖ సుఖక్షమీ" అంటూ ఘంటసాల గీతాసతనం రికార్డు పక్కనే వున్న ఓ గుడిలోంచి వినిపిస్తోంది. కొద్దిసేపట్లోనే మామూలుగా అయ్యాను.

సైకిలు తొక్కుతూనే వున్నాను. మరి కొంచెం దూరం వెళ్ళేసరికి ఒక జవరాలు ఎదురొస్తోంది. చామన ఛాయగా వుంది. దృఢమైన శరీరం. అవయవాలన్నీ అందానికి కావలసిన ఆయా నిష్పత్తులలో అమరివున్నాయి. ఆ కళ్ళు చూపరులను కైపెక్కించేంత బావున్నాయి. మెడలో తాళిబొట్టు కూడా స్పష్టంగా కన్పిస్తోంది. వివాహితే అని తెలుస్తున్నా ఆమెవైపు నుంచి నా దృష్టి మరల్చుకోబుద్ధికావడం లేదు. ఆమెను తనివి తీరా చూస్తూనే సైకిలును చిన్నగా తొక్కుతూ ముందుకు పోనిస్తున్నాను. ఒక పక్క మనసులో ఆమెను అలా చూడడం పాపం అనిపిస్తూనే వుంది. ఆమెను నేనేమీ చేయలేదే: కేవలం సౌందర్యాన్ని ఆరాధిస్తున్నాను. దట్సాల్. నాది కేవలం సౌందర్యారాధన. ఓప్లీ ఈస్థటిక్



సెప్పి, గులాబీ అందాన్ని చూస్తూ పరిమళాన్ని ఆఘ్రాణిస్తున్నాము, పూవు కోయడం లేదు కదా?" అని సరిపెట్టుకున్నాము.

ఒక తమలపాకులమ్ముకునే చిన్నదాన్ని చూసి శ్రీనాథుడు–

"తొలకరి మించు తీవగతి రేఖ దుకాణము మీద నున్న
యి
య్య ళికులల వేణితో తమలపాకుల బేరము లాడబోయి.
నే
వలచుటకేమి! శంకరుని వంటి మహాత్ముడె లింగరూపియై
పల పలలాడు దాని పెలిపయ్యెదలోపల నవ్వుచు నాట్య
మాడగన్"

అని అతుడు చెప్పకుని సరిపెట్టుకున్నాడట! నాకు ఆ పద్యం, శ్రీనాథ మహాకవి చిలిపితనం గుర్తుకొచ్చాయి. నేను చూసిన సుదతి మెడలో లింగకాయ–శివలింగ మూర్తి లేకున్నా బంగారపు తాళిబొట్టు రూపంలో శంకరుని స్నేహితుడు కుబేరుడు ఊయల ఊగుతున్నాడు లే! అని ప్రతిక్షేపించుకుని మనసు సరిపెట్టుకున్నా. ఇంతలో ఆమె నన్ను క్రాస్ చేసి వెళ్ళిపోవడం కూడా జరిగింది. హఠాత్తుగా నా సైకిలుకు ఇంకొక సైకిలు అడ్డంగా వచ్చి నిల్చుంది. ఆ సైకిలు మీద నుంచి ఆరడుగుల భారీ కాయం నల్లని ఆకారంలో నా ముందుకు దిగింది. సాక్షాత్తూ సమవర్తే వచ్చి నా కళ్ళెదుట తన కళ్ళెర్రజేస్తూ నుంచున్నాడనిపించింది.

"ఏయ్ మిస్టరూ! ఏంటి సంగతి? ఒళ్ళెలా వుంది? ఆ ఆడమనిషి ఎవరనుకున్నావు? నేను అల్లంత

దూరం నుంచి నిన్ను గమనిస్తూనే వున్నాను. ఆవిడ వైపే కన్నార్పకుండా చూస్తూ సైకిలు తొక్కుతూ వస్తున్నావు. ఆమె నా వైఫ్ తెలుసా? ఒళ్ళు జాగ్రత్త! ఏమనుకున్నావో!! మరోసారి నాకంటపడ్డావో నీ ఎముకల్లో సున్నం లేకుండా చేస్తా! జాగ్రత్త!!" అంటూ విసురుగా వెళ్ళిపోయాడు.


నా పై ప్రాణాలు పైన్నే పోయాయి. ఆ పక్కనే పోతున్న ఇద్దరు ముగ్గురు వ్యక్తులు అప్పుడు నన్ను చూసి నవ్వుకుంటూ పోవడం కూడా నేను గమనించకపోలేదు. అయినా వాడు తన పెళ్ళాన్ని అలా వెనుక నుంచి ఫాలో కావడం ఏమిటి? అనుమానం మొగుడా? మొగుడైతే పక్కనే నడవొచ్చుగా? ఛ! అయినా తనకెందుకు? "ఛీ!ఛీ! ఇవాళ ఇదేంమిటి? పాడురోజు. అన్నీ ఇలాంటి అన్వాంటెడ్, అన్‌టూవర్డ్ ఇన్సిడెంట్స్" అని అనుకుంటూ ముందుకు పోసాగాను.

మరికొంత దూరం ముందుకుపోయాక ఒక వ్యక్తి రోడ్డుకు అడ్డంగా అటూ, ఇటూ తూలుతూ ఎదురొస్తున్నాడు. బాగా తాగి వున్నాడు. నల్లగా వున్నాడు. దుస్తులు బాగా మాసివున్నాయి. పళ్ళు ఎర్రగా గార పట్టి వున్నాయి. మనిషిని చూస్తే కొంచెం అసహ్యం వేస్తోంది. ఎవర్నో అనాగరికంగా బూతులు తిడుతూ వస్తున్నాడు. "ఛీ!ఛీ!! మోస్ట్ అన్‌కల్చర్డ్ బ్రూట్. ఒట్టి మృగం. వీడికంటే ఆటవికుడే నయం" అనుకున్నాను. ఇలాంటి వాళ్ళున్న ఈ సమాజంలో నాలాంటి విద్యావంతులు, సంస్కారవంతులు తమ జీవితాల్ని ఆనందమయం చేసుకోలేరు. ఇలాంటి వాళ్ళని ఎడ్యుకేట్ చేయాలి. వీళ్ళకి సత్ప్రవర్తన నేర్పాలి. ఉత్తమ పౌర లక్షణాల గురించి బోధపరచాలి" అనుకుంటూ ఏదో ఊహించుకుంటూ నాకు నేను సుపీరియారిటీ కాంప్లెక్స్ ఫీలైపోయాను. ఆ ఫీలింగ్ నన్ను ఆవహించిన స్థితిలో అతడిని ఒక్కసారి కదిపిచూద్దామనిపించింది. ఇలా ఆలోచన రాగానే అలా నా సైకిల్ అతనిదగ్గర ఆపాను.



## ఫలించని షారూఖ్ వర్ణన

సినిమాల్లో సంపాదన చాలక బయట యాడ్ ఫిలింస్ కూడా చేసి ఎడాపెడా సంపాదించే వాళ్లలో షారూఖ్ ఖాన్ కూడా ఒకడు. ఈ మధ్య ఇండియాలో ప్రవేశపెట్టిన హైయుండై వారి శాంట్రో కారును షారుఖ్ తన స్టైయిలులో వర్ణించడం చూసే ఉంటారు కదా! కానీ ఈసారి షారూఖ్ ఖాన్‌కి ఇంపార్టెన్స్ తగ్గించి, కారు వర్ణనలకి ఎక్కువ సెకన్లు కేటాయించబోతున్నారట.



"ఏయ్! ఏమిటయ్యా? ఆ తాగుడేంటి? రోడ్డుకడ్డంగా ఆ నడవడం ఏంటి? ఆ బూతుకూతలేంటి? ఆ గుడ్డలు! నీ అవతారం నువ్వూ! ఏమన్నా బాగుందిటయ్యా? నీకు సిగ్గెయ్యడం లేదూ నీ ప్రవర్తనకు?" అడిగాను కొంచెం మందలింపు అభినయిస్తూ, ఆ ఏరియా పెద్దమనిషిలా ఫీలవుతూ–

నా మాటలక్కు ఆ మనిషికి కోపం వచ్చింది. తువ్వుక్కున కింద ఉమ్మేశాడు.

"ఏందయ్యా నీ యవ్వ? నీవు నాకేందో శెప్తాస్తుండావు! నీ దోవన నీవు పోయేహె. పేద్ద శెప్పొచ్చినాడు పెద్ద మడిసి. నిన్నేమన్నా పలకరించానా? నిన్నేమన్నా తిట్టానా? నేనేం గుడ్డలేసుకుంటే నీకెందుకు? నీ మానాన నీవు పోరాదా? తంతా నాయాలా నా జోలికొచ్చినావంటే! నోరు మూసుకొని పోయెహె" అంటూ గలగలా నాలుగు చెరిగేసి నన్ను దాటేసి పోయాడు అతగాడు. తల కొట్టేసినట్టయింది నాకు. ఆ ప్రాంతంలో అంతా నన్నే చూస్తున్నారు. అవమాన భారం నా సైకిలును

## ప్రీతిజింతా లిస్టు

'దిల్‌సే' సినిమాలో ప్రేక్షకులకి తెలిసిన ప్రీతిజింతా, తెలుగులో 'ప్రేమంటే ఇదేరా'లో నటించి మంచి మార్కులే సంపాదించింది. అయితే ముంబాయిలో మాత్రం నెలకో మగాడితో కన్పించడంతో నలుగురూ నాలుగు రకాలుగా మాట్లాడుతున్నారు. మొదట చంద్రచూర్ సింగ్ తో మొదలు పెట్టి, అజయ్ జడేజా, డినో, ఆండ్రూల తర్వాత ఇప్పుడు తాజాగా నటుడుగా మారిన మోడల్ మార్క్ రాబిన్‌సన్‌తో కన్పిస్తోందట.

స్పీడుగా ముందుకు తోసింది. ఆ పూవుకు అతి వేగంతో సైకిల్ ఆరు క్షణాల్లో అరఫర్లాంగు ముందుకుపోయింది.

తొక్కుతూనే వున్నాను. సైకిల్ చక్రాలతో పాటు నా మనసు కూడా చక్రభ్రమణం చేస్తోంది. 'కాలేజీ గాళ్‌తో భంగపాటు, జవరాలి మనిషితో చేదు అనుభవం, తాగుబోతుతో తగాదా అయినంత పని' మళ్ళీ మళ్ళీ మనసు తెరపై కదలాడుతూనే వున్నాయి. సైకిలు ముందుకు పోతూనే వుంది.

ఇంతలో ఒక ఇంటి వాకిట్లో ఉన్న పెద్ద వెడల్పయిన అరుగు మీద ఓ అయిదేళ్ళ పిల్లవాడు వాళ్ళ తమ్ముణ్ణి కాబోలు ఒళ్ళో కూర్చోబెట్టుకుని ఆడిస్తున్నాడు. ఆ ఆడుకుంటున్న పసిపిల్లవాడికి ఏడాది కూడా నిండినట్టులేదు. ఎంతో బాగున్నాడు. ఎర్రగా, బొద్దుగా వున్నాడు. బోసి నోరు, ఒత్తుగా జుత్తు. చెడ్డీ వుంది ఒంటిమీద. వాడి అన్నకు కూడా చొక్కాలేదు. పట్టీలాగూ వేసుకుని వున్నాడు.

పసివాడిని చూస్తే కరుణశ్రీ రాసిన "పాలబుగ్గల చిక్కదనాల తండ్రి–వాలుగన్నుల చక్కదనాల తండ్రి" అనే పద్యానికి ఆ బుజ్జిగాడు ఉదాహరణా? అనిపించింది.

అప్పుడే వాళ్ళన్న చక్కలిగింత పెట్టి వున్నాడేమో ఆ పసివాడు తన బోసినోటితో నిష్కల్మషంగా, స్వచ్ఛంగా, అందంగా నవ్వుతున్నాడు.

ఆ నవ్వులోని అచ్చమయిన అందం చూసి నాకు గతమంతా గాలిలోకి కొట్టుకుపోయింది. మళ్ళీ నా సైకిల్ స్లో అయింది. ఆ బాబు వంకే చూస్తున్నాను. ఆ బాబూ నన్ను చూడసాగాడు. నవ్వుతూ చూస్తున్నాడు. వాళ్ళన్న కూడా నన్ను చూశాడు. నేను నవ్వుతూ వాళ్ళవంక చూస్తున్నాను. నన్ను ఎవరనుకున్నాడో ఆ పెద్ద పిల్లవాడు పసిపిల్లవాడితో "మామ! మామ! అదిగో మామ! చూడు!!" అని. నన్ను చూసి ఏమర్థమైందో ఏమో కాని ఆ పసివాడు చేయి వూపసాగాడు గాలిలో 'చందమామ రావే! జాబిల్లి రావే! అన్నట్టుగా. నన్ను

చూసి బోసినవ్వులు ఇంకా నవ్వుతూనే వున్నాడు. నాకెంతో ముచ్చటేసింది. అంతేకాదు. మనసు ఒక అనిర్వచనీయ అనుభూతితో ఆహ్లాదపు ఆర్ద్రతతో నిండిపోయింది. "ఎ థింగ్ ఆఫ్ బ్యూటీ ఈజ్ ఎ జాయ్ ఫరెవర్" అన్న కీట్స్ పోయమ్‌లో ఒక స్టాంజా గబుక్కున గుర్తొచ్చింది.

"రోడ్డున ఎదురయ్యే అడ్డమైన దృశ్యాలు పట్టించుకోవడంలో లేదు సుఖం-శాంతి. ఉన్నంతలో ఎక్కడైనా వలుసంత నిర్మల ఆహ్లాద దృశ్యం కనిపిస్తుందేమో వెతుక్కుంటూ పోవాలి. అప్పుడే మన దైనందిన జీవితంలో సుఖం-శాంతి' అంటూ ఒక చక్కని సందేశాన్నిస్తున్నదా అవట్టుంది ఆ పసివాడి నవ్వు.

తేలికపడ్డ మనసుతో సైకిల్ స్పీడుగా తొక్కుతున్నాను. కొద్దిసేపట్లో ఆఫీసు ముంగిట్లో ఆగింది.


ఆఫీసు వాకిట్లో సైకిలు దిగగానే కన్పించారు ఆఫీసర్లు. వాళ్ళ కాన్ఫరెన్సు క్యాన్సిల్ అయినట్టు టెలిగ్రాం రావడం వల్ల వాళ్ళు క్యాంపుకు వెళ్ళలేదట. నా సంతోషం నీరుగారిపోయింది.

అంతలోనే "కంగ్రాట్స్ కరుణాకర్! ఇప్పుడే హైదరాబాద్ నుంచి ట్రంక్‌కాల్ వచ్చింది. నీకు ప్రమోషన్ ఇస్తూ పార్వతీపురం ట్రాన్స్‌ఫర్ చేశారు నిన్ను" అంటూ నా పై ఆఫీసరు కరచాలనార్థం తన కుడి చేతిని ముందుకు చాచాడు అభినందిస్తూ. నేను ఆశ్చర్యంగా చేయి కలిపాను.

బ్రతుకులోనూ, బ్రతుకుతెరువు లోనూ ఎప్పుడూ ఆందోళన, ఉద్రిక్త క్షణాలే కావు, ఆనంద రవాలూ వుంటాయని అప్పుడనిపించింది. ఆ పసివాడు ఒలకబోసిన నవ్వు, ఇప్పుడు నేను విన్న ఈ ప్రమోషన్ వార్త నాకు రెండో పార్శ్వాన్ని రుచి చూపించాయి. ఆ సాయంత్రం ఇంటికి చేరేసరికి మా ఇంట్లోంచి ఫ్యామిలీ డాక్టర్ బయటకు వస్తూ అన్నది నన్ను చూసి " కంగ్రాట్స్ కరుణాకర్ గారూ! మీకు తండ్రిగా ప్రమోషన్ వస్తుంది! వెయిట్ చేయండి!" అంటూ. ఉదయం ఆఫీసుకెళ్ళేటప్పుడు పాడైన మూడ్ ఇప్పుడు పూర్తిగా నా అధీనంలోకి వచ్చింది డబుల్ ప్రమోషన్ వచ్చిందన్న సంబరం ఆనంద పారవశ్యంలో ముంచెత్తింది. శ్రీమతి సిగ్గుల మొగ్గే అయింది.

### కరిష్మాకపూర్ ఆటోగ్రాఫ్

ఇటీవల లండన్‌లో ఓ ప్రోగ్రాంలో పాల్గొన్న కరిష్మాకపూర్ ఆ తర్వాత ఫొటో సెషన్‌లో అలసి పోయి హోటల్‌కి బయల్దేరితే హిందీ సినిమాలు చూసే అక్కడి జనం ఆటోగ్రాఫ్ కోసం వెంటబడితే పారిపోయి కారెక్కేసిందట. అయితే న్యూఢిల్లీ నుంచి హనీమూన్ కోసం అక్కడి కెళ్ళిన ఓ జంటని మాత్రం పిలిచి మరీ ఆటోగ్రాఫ్ ఇచ్చిందట. కరిష్మాకపూర్ ఆటోగ్రాఫ్‌కి అంత సీనుందా?



## విన్నపాలు

# సంభాషణ

ఇద్దరు - ఒకడు సీతారాం - పోనీ పోనీ - ఏదైతే అది - సర్ సరే- అదైనా కాకపోనీ- ఏదయినా కాకపోనీ - పోనీ టెయిలయినా కాకపోనీ - కాణీకి కాకపోని పనేదీ లేదప్పట్లో - సెంట్‌కి కూడా జివ్వ విడిచేసే డాలర్ నాదగ్గరుంది గురూ - జాన్‌డన్ కాఫిన్లో చనిపోకముందే - ఛ ఛ - జాన్‌డన్ చనిపోకముందే కాఫిన్‌లో - ఛీ ఛీ- అన్నమాచార్య నిగమానుసార గంధపు చర్చలూ చర్యలూ చేయించుకున్నాడు గురూ - దేహంలోంచి సిగ్గు బిళ్ళ జారిపోతూండగా - దొరికిన చేలమేదో అడ్డం కట్టుకుని నా డాలర్‌ని ఇంకా చూపుతూనే ఉన్నా బాక, బాలమురళి రవళుల్ని వేలవేస్తూన్నా - సంగీత స్రవంతిలో అమ్మా నాన్నల్ని నాణ్యాలుగా - మూడోసారి ఒకసారి పదమూడోసారి - గంబ్రీనస్‌లో కూచుని ఎడం చేతితో పాడే సాష్క పదేపదే కొనుక్కుంటున్నాడు నేడిలా - అయిదో ఆరో తొమ్మిదో సింఫనీలు విప్పి చూడండ్రి - తల్లుల పాలముద్దలూ ప్రియురాళ్ళ కుంచు వక్షాలూ కరగాలి కదా కరిగితే కదా భాషణ పూర్తయ్యేది కరిగితే కదా నువ్వూ నేనూ కరిగేది

-మో